స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

తెలంగాణచౌక్, అక్టోబర్ 5: నగరంలోని కోతిరాంపూర్ నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియం వెళ్లే మార్గంలో నూతనంగా నిర్మించిన రహదారిపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రమాదాలను నియంత్రించాలని సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్‌రెడ్డి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మణికంఠరెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం నగర ఏసీపీ సురేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఇక్కడ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పైడిపల్లి రాజు ఉన్నారు.

పండుగలకు ఏర్పాట్లు

ఇల్లందకుంట, అక్టోబర్ 5: బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా మండలంలోని గ్రామాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎంపీడీవో పుల్లయ్య అధికారులకు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామంలో కార్యదర్శులు అందుబాటులో ఉండి పనులను పర్యవేక్షించాలని సూచించారు. ఇక్కడ గ్రామ ప్రత్యేకాధికారులు రాణి, దివ్య, ఎంపీవో వెంకటేశ్వర్ రావు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: AU SMALL FINANCE BANK, WARANGAL Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to Bongoni Sadanandam, S/o.Late Lingaiah, Age: 55 years, Occ:Agriculture, R/o: H.No. 2-112, Dharmaram (P.B) village Jammikunta mandal of Karimnagar district, by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages, Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 07 days (Seven days) from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

In Dharmaram (P.B) village and Jammikunta Municipality limits, the survey number 526, a house bearing mumber 2-112 belongs to part of vacant place to an extent of 400.00 Square yards its equivalent to an extent of 334.40 Square meters, within the boundaries bounded on:
North: Vacant place of Bongoni Veeraiah allotted the (schedule 4 property), **South:** House of Bongoni Srinivas allotted the (schedule 2 property),
East: Vacant place of Bongoni Veeraish allotted the (schedule 4 property). **West:** R&B Road leads to Jammikunta to Vavilala.
Is situated Dharmaram (P.B) village Jammikunta village and municipality limits & mandal of Karimnagar dist
Date: 05-10-2024

Sd/- G. LAXMANA MURTHY, ADVOCATE
20-237, Vidyanagar, Huzurabad. CELL: 94403 69866

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331783-All

DASARA OFFER
★Invest 15 Lakhs and get Monthly Income 10,000/- for more details Contact: Dr. Financial Consultants. 8106826332, 9391665516.
NT-333073

JYOTHI COLLEGE OF EDUCATION
(V) Thadoor, (M) Thangallapalli, (D) Rajannasircilla
Category-B
(Managment Seats available)
Cell: 9491472549, 9966494046, 9490865347

WANTED PLOTS
★హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-336725-All

LOST
తేది: 01-10-2024, మంగళవారం రోజున సుల్తానాబాద్ నుండి పెద్దపల్లికి వెళ్తుండగా మార్గమధ్యంలో నా యొక్క ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం: 1099/2011 పోయినది. దొరికిన వారు సంప్రదించండి:
పేరం సుజాత W/o. బాబురావు. సెల్: 94934 67653.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

కేడీసీసీ బ్యాంక్‌లో బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న చైర్మన్, తదితరులు

తిమ్మాపూర్: వాగేశ్వరిలో బతుకమ్మ ఆడుతున్న విద్యాసంస్థల కోశాధికారి శోభారాణి, విద్యార్థినులు

నగరంలోని వాగేశ్వరి కళాశాలలో బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న చైర్మన్, డైరెక్టర్లు

అట్టహాసంగా పూల పండుగ

- ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో బతుకమ్మ సంబురాలు
- ఆడిపాడిన ఆడబిడ్డలు

జ్యోతిష్మతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (అటానమస్) కళాశాలలో..

కమాన్‌చౌరస్తా/తిమ్మాపూర్/తిమ్మాపూర్ రూరల్/ కరీంనగర్ రూరల్/ హుజూరాబాద్ రూరల్/ టౌన్/ జమ్మికుంట/మానకొండూర్/వీణవంక/చిగురుమామిడి , అక్టోబర్ 5: జిల్లా వ్యాప్తంగా శనివారం బతుకమ్మ సంబురాలు అట్టహాసంగా కొనసాగాయి. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలోని కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్‌లో బ్యాంక్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, సీఈవో ఎన్ సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు ఒక్కచోట చేరి బతుకమ్మను పేర్చి ఆడిపాడారు. అలాగే, నగరంలోని వాగేశ్వరి డిగ్రీ కళాశాల, ఎస్వీజేసీ జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబురాలు అట్టహాసంగా సాగాయి. తిమ్మాపూర్ మండల కేంద్రంలోని జ్యోతిష్మతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (అటానమస్) కళాశాలలో విద్యార్థినులు తీరొక్క పూలతో బతుకమ్మ పేర్చి ఆడి పాడారు. ఈ సందర్భంగా సామాజిక సందేశాలతో ఉత్తమంగా రూపొందించిన బతుకమ్మకు కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్ రావు నగదు బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ సుమిత్ సాయి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఎస్.రావు, డీన్ అకాడమిక్ డా. వైశాలి, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు. రామకృష్ణ కాలనీలోని వాగేశ్వరి విద్యా సంస్థలో నిర్వహించిన బతుకమ్మ సంబురాలకు విద్యాసంస్థల కోశాధికారి గంద్ర శోభారాణి ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థినులతో కలిసి ఆడి పాడారు. బతుకమ్మ విశిష్టతను కళాశాల సెక్రటరీ గంద్ర శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాలల సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ వినోద్, ప్రిన్సిపల్స్ శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు. కరీంనగర్ మండలం బొమ్మకల్‌లోని ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన బతుకమ్మ సంబురాల్లో విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు, కళాశాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని ఆడిపాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాగేంద్ర సింగ్, ఏవో రాజశేఖర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కిశోర్, అధ్యాపకులు పాల్గొన్నారు. హుజూరాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ కళాశాల ఆవరణలో బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటగా, ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ శంకర్, బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల రిజిస్ట్రార్ వీ రాజేశ్వరరావు, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ యోగేశ్ పుండలిక్, అధ్యాపకురాలు గౌరీ పుండలిక్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏ కొమురయ్య, అధ్యాపకులు సుప్రీత, సుభద్ర, పద్మ, కిరణ్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు. జమ్మికుంట పట్టణంలోని కాకతీయ, విస్‌డమ్ జూనియర్ కాలేజీల్లో అధ్యాపకుల ఆధ్వర్యంలో విద్యార్థినులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. ఆయా కార్యక్రమాల్లో కాకతీయ ప్రిన్సిపాల్ రవీందర్, విస్‌డమ్ ప్రిన్సిపాల్ విజేందర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబురాలను ప్రిన్సిపాల్ వి.ఆంజనేయరావు ప్రారంభించగా, మహిళా ఉద్యోగులు, విద్యార్థినులు ఆటపాటలు, కోలాటాలతో సందడి చేశారు. మానకొండూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహిళా అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థినులు బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. కళాశాల ప్రిన్సిపాల్ కె. రాజేశ్వర్‌రావు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల బతుకమ్మ సంబురాలతో సందడిగా మారింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, అధ్యాపకులు భాస్కర్, రవీందర్, జైపాల్‌రెడ్డి, శోభన్‌బాబు, స్వప్న, సుమలత, కరుణ, కల్పన, శైలజతో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. చిగురుమామిడి మండల పరిషత్ కార్యాలయం వద్ద మహిళా ఉద్యోగులు బతుకమ్మ ఆడారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను మరువవద్దని ఎంపీడీవో ఖాజా మొయినొద్దీన్ సూచించారు.

ఎస్వీజేసీ కళాశాలలో బతుకమ్మతో హాజరవుతున్న నిర్వాహకులు

ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు, అధ్యాపకులు

హుజూరాబాద్ రూరల్: కిట్స్ కళాశాలలో..

సబ్ జైలు తనిఖీ

హుజూరాబాద్ టౌన్, అక్టోబర్ 5: పట్టణంలోని సబ్ జైలును శనివారం కోర్టు న్యాయమూర్తులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు కల్పిస్తున్న సౌకర్యాల గురించి ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి డి. వెంకటేశ్, లీగల్ సర్వీస్ అథారిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్, లీగల్ సర్వీస్ అథారిటీ హుజూరాబాద్ చైర్మన్, న్యాయమూర్తులు పాలడుగు అలేఖ్య, జి. స్వాతి, సబ్ జైలు అధికారి దేవేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గాదేవికి నరేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు

చొప్పదండి, అక్టోబర్ 5: పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్ఠించిన దుర్గాదేవిని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు బద్దం శశిధర్ రెడ్డి, కళ్లెం నవీన్ కుమార్, ముత్యాల నిఖిల్ రెడ్డి, జాగిరి సాగర్, బూరుగు శ్రీకాంత్, వైభవ్, అరుణ్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

అంతా రామమయం పుస్తకావిష్కరణ

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 5 : రుద్రమ సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ అడువాల సుజాత సంపాదకత్వంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మామిడాలపల్లి విద్యార్థులు రచించిన అంతా రామమయం కవితా సంకలనాన్ని ఫిలింభవన్‌లో పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ జీవీ శ్యాంప్రసాద్ లాల్ ఆవిష్కరించారు. రేపటి తరం రచయితలను తయారు చేయడానికి పూనుకున్న డాక్టర్ అడువాల సుజాతను ఆయన ప్రశంసించారు. ఇక్కడ నేషనల్ బుక్ ట్రస్ట్ సంపాదకుడు డాక్టర్ పత్తిపాక మోహన్, స్తంభంకాడి గంగాధర్, నంది శ్రీనివాస్, గాజుల రవీందర్, గంద్ర లక్ష్మణ రావు, కల్వకుంట రామకృష్ణ, సుద్దాల శోభారాణి, డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్, నీలగిరి అనిత తదితరులు పాల్గొన్నారు.

కేవీలో కళోత్సవాలు

తిమ్మాపూర్, అక్టోబర్ 5: మండలంలోని అల్గునూర్ గ్రామంలో గల కేంద్రీయ విద్యాలయంలో క్లస్టర్ లెవల్ కళోత్సవాలు రెండు రోజుల పాటు నిర్వహించారు. తొమ్మిది పాఠశాలలకు చెందిన 250మంది విద్యార్థులు పాల్గొని నృత్యాలు, గానం, హస్తకళ, వాయిద్యం తదితర కళల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఇక్కడ ప్రథమ బహుమతులు సాధించిన విద్యార్థులు ప్రాంతీయ స్థాయిలో పాల్గొననున్నారు. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా రతన్ కుమార్, జయశ్రీ, రంగాచార్య, కేబీ శర్మ, వీణ, రాజేశం, లక్ష్మీనారాయణ, సంపత్ కుమార్, దేవేందర్ వ్యవహరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ పంకజ్ కుమార్, ఉపాధ్యాయులు వామన్ రావు, వందన, రామ్ నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ మేయర్ సర్దార్ పరామర్శ

శంకరపట్నం, అక్టోబర్ 5: బీసీ ఆజాదీ యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్ కుమార్‌ను శనివారం మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ పరామర్శించారు. బీసీల హక్కుల సాధన కోసం నిరాహార దీక్ష చేసిన సంజయ్ అనారోగ్యంతో కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందగా, మాజీ మేయర్ కరీంపేట్ గ్రామం వెళ్లి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఆయన వెంట నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంజపడుగు హరిప్రసాద్, కార్పొరేటర్ సదవేని శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ గోపి మల్లేశం ఉన్నారు.

నూతన నియామకాలు

వీణవంక, అక్టోబర్ 5: నర్సింగాపూర్ గ్రామానికి చెందిన కండె మహేందర్‌ను ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శిగా జిల్లా నాయకులు శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన ఎన్నికకు సహకరించిన జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి ఇంజం వెంకటస్వామి, మాజీ జిల్లా అధ్యక్షుడు రేణుకుంట్ల సాగర్, నాయకులు మధునయ్య, సంపత్, రమేశ్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి, అక్టోబర్ 5 : ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడిగా సిపెల్లి నరేశ్‌ను ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అలాగే ఆర్నకొండ గ్రామ అధ్యక్షుడిగా మోదుంపెల్లి సంపత్, ఉపాధ్యక్షుడిగా గద్దపాక అనిల్, ప్రధాన కార్యదర్శిగా చిలుముల మహేశ్, కార్యదర్శులుగా మోదంపల్లి శేఖర్, ఉదయ్ ఎన్నికయ్యారు.

శిఖం భూమిని కాపాడాలి

కొత్తపల్లి, అక్టోబర్ 5: మండలంలోని సీతారాంపూర్ రెవెన్యూ గ్రామ శివారులో గల మేళ్లకుంట శిఖం భూమిని కాపాడాలని కాలనీవాసులు శనివారం తహసీల్దార్ రాజేశ్‌కు వినతిపత్రం అందజేశారు. సర్వే నం 71లో తాత్కాలిక రోడ్డుకు ఇరువైపులా చెరువు శిఖం భూమి ఉందని, ఇప్పటికే చెరువుకు సంబంధించిన శిఖం భూమి కొంత ఆక్రమణకు గురైందని తహసీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. చెరువు శిఖం భూమిని పరిరక్షించేందుకు వెంటనే సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు. వినతిపత్రంలో ఇచ్చిన వారిలో పలువురు సీతారాంపూర్ కాలనీవాసులు ఉన్నారు.

నెమలి వాహనంపై దుర్గాభవానీ దర్శనం

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 5: నగునూర్ గ్రామంలోని పరివార సమేత దుర్గాభవానీ ఆలయంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు శనివారం దుర్గాభవానీ అమ్మవారు కౌమరీ అలంకరణలో నెమలి వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రాంగణంలో యజ్ఞశాలలో చండీహోమం ప్రారంభించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ ఫౌండర్ వంగళ లక్ష్మణ్, ఆలయ కమిటీ బాధ్యులు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కాన్పులో నిర్లక్ష్యం!

- ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో ఇద్దరు శిశువుల మృతి
- నెల రోజుల్లోనే రెండు ఘటనలు

హుజూరాబాద్, అక్టోబర్ 5: పట్టణంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో నెల రోజుల్లో ఆపరేషన్ వికటించి ఇద్దరు శిశువులు మృతి చెందడం చర్చనీయాంశమైంది. అయితే వారి మృతికి కాన్పు చేయడంలో డాక్టర్ నిర్లక్ష్యమే ప్రధాన కారణమని సమాచారం. కేవలం డబ్బుల కోసం రిస్కుతో కూడిన ఆపరేషన్ చేయడంతోనే ఈ ఘటనలు జరిగినట్టు హాస్పిటల్స్ వర్గాల్లో చర్చ సాగుతున్నది. ఈ విషయం బయటకు రాకుండా ఉండేందుకు హాస్పిటల్ యాజమాన్యం బాధితులకు డబ్బులు ఇస్తానని చెప్పి మభ్య పెట్టే ప్రయత్నం చేసింది. అయితే, ఆనోటా ఈనోటా ఈ విషయం బయటకు పొక్కింది. పట్టణంలోని హాస్పిటళ్ల తీరు జిల్లాలో ఏదో ఒక రకంగా చర్చనీయాంశమవుతూనే ఉంది. ఇటీవల కాలంలో అక్రమ అబార్షన్ల విషయం మరిచిపోకముందే ఈ ఘటన చోటుచేసుకోవడం వైద్య వర్గాల్లో తీవ్రకలకలం రేపుతున్నది.

ఉద్యోగులకు అంబులెన్స్ సౌకర్యం కల్పించాలి

కార్పొరేషన్, అక్టోబర్ 5 : కరీంనగర్ నగరపాలక సంస్థలో పనిచేస్తున్న శానిటేషన్, వాటర్ సప్లయి, హరితహారం, డ్రైవింగ్ విభాగాల్లో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ప్రమాదాలకు గురవుతున్న తరుణంలో అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని, చికిత్స కోసం ప్రత్యేక ఆరోగ్య కేంద్రం మంజూరు చేయాలని ఉద్యోగులు శనివారం మేయర్ యాదగిరి సునీల్ రావును భగత్ నగర్ క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. అంతే కాకుండా సంబంధిత విభాగాల్లో పని చేసే పర్మినెంట్ ఉద్యోగులకు విధుల్లో అందించే ప్రయోజనాలను కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సైతం వర్తింపజేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ సలహాదారు బొమ్మిడి శ్రీనివాస్, అధ్యక్షుడు గడ్డం సంపత్, కోశాధికారి మైలారం మంజుల, ప్రధాన కార్యదర్శి తిరుపతి, ఉద్యోగులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు రెండు మాసాల్లో పూర్తి చేస్తాం

38వ డివిజన్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మేయర్ సునీల్‌రావు

కార్పొరేషన్, అక్టోబర్ 5: నగర వ్యాప్తంగా పెండింగ్‌లో పలు అభివృద్ధి పనులను వచ్చే రెండు మాసాల్లో పూర్తి చేస్తామని మేయర్ యాదగిరి సునీల్‌రావు తెలిపారు. అలాగే ప్రజల పెండింగ్ సమస్యలన్నీ నాలుగు నెలల్లో పరిష్కరిస్తామని పేర్కొన్నారు. శనివారం స్థానిక 38వ డివిజన్‌లోని శ్రీహరినగర్‌లో రూ.12 లక్షల నిధులతో 3 చోట్ల సీసీ రోడ్డు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, శ్రీహరినగర్ ప్రాంతంలో పీటీసీ డ్రైనేజీ సిస్టమ్ సరిగా లేక ఇబ్బందులు వస్తున్నాయని ప్రజలు తమ దృష్టికి తెచ్చారని, ఆ సమస్యను కమిషనర్ ద్వారా పోలీస్ శాఖ దృష్టికి తీసుకెళ్లి చక్కటి డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. హరిహరనగర్ ప్రాంతంలో హై లెవల్ నీటి సరఫరా సమస్యలు పరిష్కరిస్తామన్నారు. నగర వ్యాప్తంగా బతుకమ్మ, దసరా పండుగలకు నగరపాలక సంస్థ ద్వారా ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దాదాపు రూ.2 కోట్లతో ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కచ్చు రవి, అధికారులు పాల్గొన్నారు.

సాయి కుమార్ కుటుంబాన్ని ఆదుకుంటాం: ఎమ్మెల్యే కవ్వంపల్లి

మానకొండూర్ రూరల్, అక్టోబర్ 5: ఈదుల గట్టెపల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం ప్రమాదవశాత్తు ఇంట్లో సజీవ దహనమైన ఏడేళ్ల బాలుడు అంగిడి సాయి కుమార్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భరోసా ఇచ్చారు. శనివారం జిల్లా ప్రభుత్వ ప్రధాన దవాఖానలో పోస్టుమార్టం కోసం మార్చురీలో భద్రపరిచిన సాయి కుమార్ మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం సాయి కుమార్ తల్లిదండ్రులు అనిత-రాజ్ కుమార్‌ను ఎమ్మెల్యే ఓదార్చారు. ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పరంగా చేయూతనందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీనిచ్చారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో జిల్లా జట్ల సత్తా

కొత్తపల్లి, అక్టోబర్ 5 : 68వ రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ అండర్-17 బాలబాలికల హ్యాండ్‌బాల్ పోటీల్లో జిల్లా జట్లు అద్భుత ప్రతిభ చూపి ద్వితీయస్థానం కైవసం చేసుకున్నాయి. నారాయణపేట జిల్లా కోస్గి మండలంలో ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకు జరిగిన ఈ పోటీల్లో కరీంనగర్ జిల్లా బాలికల జట్టు మహబూబ్‌నగర్ జిల్లా జట్టుపై, బాలుర జట్టు హైదరాబాద్ జిల్లా జట్టుపై విజయం సాధించి ద్వితీయస్థానంలో నిలిచినట్లు మేనేజర్, కోచ్‌లు భాను, బి. రాజ్‌కుమార్, కలిగేటి శ్రీనివాస్, రాకేశ్ పేర్కొన్నారు. విజయం సాధించిన జట్లను కరీంనగర్ జిల్లా విద్యాధికారి సీహెచ్ జనార్దన్‌రావు, జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ వేణుకుమార్, పేట టీఎస్ అధ్యక్ష కార్యదర్శులు అంతడుపుల శ్రీనివాస్, యూనిస్ పాషా, క్రీడా సంఘాల ప్రతినిధులు అభినందించారు.

పారమిత విద్యార్థుల ప్రతిభ

కొత్తపల్లి, అక్టోబర్ 5 : హైదరాబాద్‌లోని షేక్‌పేటలో ఈనెల 5 నుంచి జరిగే రాష్ట్రస్థాయి జూనియర్, సబ్ జూనియర్ బాక్సింగ్ పోటీలకు పారమిత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు బాలాజీ పేర్కొన్నారు. ఇటీవల కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి బాక్సింగ్ పోటీల్లో పాల్గొన్న పారమిత విద్యార్థులు పి. రచన, ఎం. నక్షత్ర, ఎం. నిధి, ఆర్. తనష్ రాజ్, పి. సిద్రిత్‌రెడ్డి ప్రతిభ చాటి రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారు. వీరిని పాఠశాల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు, డైరెక్టర్లు అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు సెయింట్ జార్జ్ విద్యార్థి ఎంపిక

కొత్తపల్లి, అక్టోబర్ 5 : గద్వాల్‌లో ఈనెల 8న జరిగే ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి అండర్-14 క్రికెట్ పోటీలకు స్థానిక సెయింట్ జార్జ్ సీబీఎస్ఈ పాఠశాలకు చెందిన విద్యార్థి దీక్షిత్ ఎంపికయ్యాడు. కరీంనగర్ జిల్లా జట్టు తరపున రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థిని విద్యా సంస్థల చైర్మన్ డా ఫాతిమారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

బల్దియా కార్యాలయ సిబ్బందికి గిఫ్ట్స్ పంపిణీ

కార్పొరేషన్, అక్టోబర్ 5: నగరపాలక సంస్థ కార్యాలయంలో పని చేస్తున్న సబార్డినేట్స్, డ్రైవర్లకు బతుకమ్మ, దసరా కానుకగా శనివారం మేయర్ సునీల్ రావు తన చాంబర్‌లో దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, కార్పొరేటర్ జంగిలి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబురాల్లో నగరపాలక సంస్థకు ప్రథమ బహుమతి

కరీంనగర్‌లో టీఎన్జీవో సంఘం బతుకమ్మ సంబురాల పోటీలను నిర్వహించగా, వీటిల్లో నగరపాలక సంస్థకు ప్రథమ బహుమతి వచ్చింది. నగరపాలక సంస్థకు చెందిన మహిళా ఉద్యోగులు, సిబ్బంది పాల్గొని తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఉయ్యాల పాటలతో ఆడి పాడుతూ సంబురాల పోటీల్లో పాల్గొన్నారు. సంప్రదాయ బద్ధంగా వేడుకల్లో పాల్గొన్న నగరపాలక సంస్థ కార్యాలయానికి మొదటి బహుమతిని ప్రకటించి సంఘ నాయకులు అందించారు. శనివారం మహిళా అధికారులు, సిబ్బంది నగరపాలక సంస్థ కార్యాలయంలో మేయర్, కమిషనర్‌ను కలుసుకున్నారు.

రెండో విడుత దళితబంధు నిధులు విడుదల చేయాలి

వీణవంక, అక్టోబర్ 5: హుజూరాబాద్ నియోజకవర్గంలోని దళితులకు రెండో విడుత 'దళితబంధు' నిధులు వెంటనే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీధర్‌కు ఎంఎస్పీ మండలాధ్యక్షుడు పర్లపెల్లి తిరుపతి, ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు మోరె అరుణ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ప్రభుత్వం రెండో విడుత నిధులు విడుదల చేయకపోతే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ స్వయంగా బహిరంగ సభ ఏర్పాటు చేసి, బాధితుల అందరి తరపున ప్రభుత్వం మెడలు వంచే బాధ్యత తీసుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి ఇంజం వెంకటస్వామి, మాజీ జిల్లా అధ్యక్షుడు రేణుకుంట్ల సాగర్, నాయకులు పాల్గొన్నారు.

పెన్షన్ పెంపు హామీ అమలేది?

కలెక్టరేట్, అక్టోబర్ 5 : అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన దివ్యాంగుల పెన్షన్ పెంపు హామీ ఇంకెప్పుడు అమలు చేస్తారో చెప్పాలని తెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జె.సంపత్‌కుమార్ డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని మంకమ్మతోటలో గల ఆసంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా వికలాంగుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ అంటున్న కేంద్ర ప్రభుత్వం కూడా పెన్షన్లు పెంచడం లేదని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే పెన్షన్ పెంచాలని, లేనిపక్షంలో దసరా అనంతరం వరుస ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో ఉమ్మడి జిల్లాలోని పలు మండలాల నుంచి వచ్చిన దివ్యాంగులతో పాటు ఆసంఘం ప్రతినిధులు రాజ్‌కుమార్, మనోహరస్వామి, వెంకటేశ్వర్లు, పెరుమయ్య, ఎగ్గిడి ఆంజనేయులు, ఉసికె మల్లయ్య, తహసీన్, నస్రీన్ జహన్, రాజ్‌మహ్మద్, మందల రాజు, తగరపు స్వామి, చల్లగొండ మలహార్ రావు, ముత్యాల వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

శంకరపట్నం, అక్టోబర్ 5: నవంబర్ 9న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే నిరసన కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ సదస్సు రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆడెపు నర్సయ్య పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి, ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా స్పష్టమైన వైఖరి అనుసరించాలని కలెక్టరేట్ ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపనున్నట్లు వెల్లడించారు.

'కాకా'కు ఘన నివాళి

కలెక్టరేట్/కార్పొరేషన్/రాంనగర్/ హుజూరాబాద్ టౌన్/ జమ్మికుంట, అక్టోబర్ 5: మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) జయంతి వేడుకలను శనివాం జిల్లా వ్యాప్తంగా అధికారికంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించారు. కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాకా చిత్రపటానికి అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో కాకా చిత్రపటానికి మేయర్ సునీల్‌రావు, కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, పాలకవర్గ సభ్యులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆయన సేవలను కొనియాడారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జి. వెంకటస్వామి చిత్రపటానికి అడిషనల్ డీసీపీ ఎ. లక్ష్మీనారాయణ పూలమాల వేసి నివాళులర్పించారు. కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన కాకా జయంతి వేడుకల్లో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపల్ కార్యాలయాల ఆవరణలో కాకా చిత్రపటానికి మున్సిపల్ అధ్యక్షులు గందె రాధిక, రాజేశ్వర్‌రావు, కమిషనర్ ఎండీ అయాజ్, తదితరులు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

క్రీడాకారులు నైపుణ్యం పెంపొందించుకోవాలి

చిగురుమామిడి, అక్టోబర్ 5: గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మండల కేంద్రంలో నియోజకవర్గ స్థాయి చిగురుమామిడి ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్‌ను శనివారం వివిధ పార్టీల నాయకులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. టోర్నమెంట్‌లో 40 జట్లు పాల్గొంటుండగా, స్పాన్సర్‌గా విన్నర్‌కు బహుమతి షీల్డ్‌తో పాటు 20 వేల రూపాయలు, రన్నరప్‌కు 10వేల రూపాయలతో పాటు పలు షీల్డ్‌లను కొత్త శ్రీనివాస్ రెడ్డి అందిస్తున్నారని ఆర్గనైజర్స్ తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా నాయకుడు సాంబారి కొమురయ్య, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు పెనుకుల తిరుపతి, మాజీ ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మిట్టపల్లి మల్లేశం, మాజీ సర్పంచ్ బోయిన శ్రీనివాస్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఆకవరం శివప్రసాద్, లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, సీనియర్ జర్నలిస్ట్ గాదె రఘునాథ్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఒంటెల కిషన్ రెడ్డి, పీచుపల్లె బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, ఆర్గనైజర్స్ గందె సాయినాథ్, జీల లడ్డు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 5: మొగ్దుంపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు శనివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. 25 సంవత్సరాలు తర్వాత ఒక్కచోట కలిసిన వారు తమ చిన్ననాటి జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. విద్యనేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఆటపాటలతో రోజంతా సరదాగా గడిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీల హక్కుల కోసం సంఘటితం కావాలి

శంకరపట్నం, అక్టోబర్ 5: బీసీల హక్కుల సాధన కోసం సంఘటితం కావాలని బీసీ ఆజాదీ యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి బొంగోని అభిలాష్ అధ్యక్షతన నిర్వహించిన బీసీల ఆత్మీయ సదస్సులో సంజయ్ మాట్లాడారు. కార్యక్రమానికి బీసీ కుల సంఘాల ప్రతినిధులుగా వివిధ సంఘాల నాయకులు హాజరయ్యారు.

రైల్వే ప్రయాణ రాయితీ పునరుద్ధరించాలి

కలెక్టరేట్, అక్టోబర్ 5 : వయోవృద్ధులకు రైల్వే ప్రయాణ రాయితీ పునరుద్ధరించాలని సీనియర్ సిటిజన్ల ఫోరం జిల్లా అధ్యక్షుడు సముద్రాల జనార్దన్ రావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శనివారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను నగరంలోని మహాశక్తి ఆలయంలో కలిసి, వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కరోనా నేపథ్యంలో ఆరేళ్ల నుంచి వృద్ధులకు రైల్వే శాఖ ప్రయాణ రాయితీ నిలిపివేసినట్లు గుర్తు చేశారు. వయోవృద్ధుల సంక్షేమ చట్టం 2019ని పార్లమెంటులో ప్రవేశపెట్టేలా మంత్రివర్గంలో చర్చించాలన్నారు. అలాగే, నగరంలోని జడ్పీ క్వార్టర్స్‌లో నిర్వహిస్తున్న వయోవృద్ధుల డేకేర్ సెంటర్‌ను సందర్శించాలని ఆహ్వానించారు. మంత్రి సంజయ్‌ని కలిసిన వారిలో మర్రిపల్లి మహేందర్, శంకరానంద్, తదితరులున్నారు.

వీఆర్ఏల వారసులకు ఉద్యోగావకాశాలు కల్పించాలి

కలెక్టరేట్, అక్టోబర్ 5 : ఉద్యోగ విరమణ పొందిన 55-61 ఏళ్ల వయసు గల వీఆర్ఏల వారసులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని పలువురు రిటైర్మెంట్ వీఆర్ఏల వారసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆర్డీవో కె.మహేశ్వర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, తక్కువ సమయంలో ఎలాంటి ప్రయోజనాలు పొందక ఉద్యోగ విరమణ పొందిన దృష్ట్యా కాంగ్రెస్ ప్రభుత్వం తమకు న్యాయం చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2,500 మంది వరకు ఉద్యోగ విరమణ పొందగా, కొద్ది నెలలుగా ప్రతి నెలా వంద మందికి పైగా రిటైర్ అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరిపట్ల రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, నేడు జరుగనున్న రెవెన్యూ శాఖ సమావేశంలో చర్చించి న్యాయం చేయాలని వినతిపత్రంలో కోరారు.

కేఎన్ఎం వంగడంపై అవగాహన

శంకరపట్నం, అక్టోబర్ 5: సన్న వరిరకం అయిన కేఎన్ఎం-12368 బీపీటీ, హెచ్ఎంటీ రకాలకు దీటైన వంగడం అని ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ వరి విభాగం ప్రధాన శాస్త్రవేత్త దామోదర రాజు తెలిపారు. శనివారం మండలంలోని చింతలపల్లె గ్రామంలో క్షేత్ర దినోత్సవంలో భాగంగా చిరు సంచుల దశలో ఉన్న వరి రకం కేఎన్ఎం-12368 సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే తెగుళ్లు, చీడ పీడల సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. 18వ విడుత పీఎం కిసాన్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏడీఏ శ్రీధర్, శాస్త్రవేత్త కిరణ్‌బాబు, ఏవో వెంకటేశ్, ఏఈవోలు, రాజ్‌కుమార్, కీర్తన, సునంద, రైతులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయిపోటీలకు మోడల్ విద్యార్థులు

సైదాపూర్, అక్టోబర్ 5: సోమారం మోడల్‌స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సంపత్‌కుమార్, పీడీ విష్ణువర్ధన్‌గౌడ్ తెలిపారు. జిల్లా స్థాయిలో జరిగే కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రికెట్, అథ్లెటిక్ తదితర క్రీడల్లో 30మంది ఎంపికకాగా, వారిని ప్రిన్సిపాల్ అభినందించారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టిన యువకులు

రామడుగు, అక్టోబర్ 5 : గత ఆగస్టులో కురిసిన భారీ వర్షాలకు రామడుగు మండలం దత్తోజీపేటలోని రెడ్డికాలనీకి వెళ్లే దారి సుమారు కిలోమీటర్ మేర గుంతలమయమై నడవలేని స్థితికి చేరుకోగా, ఆ గ్రామానికి చెందిన యువకులే ముందుకువచ్చి ట్రాక్టర్ల ద్వారా సమీపంలో నుంచి మట్టిని తెచ్చి గుంతలను పూడ్చారు. కాగా, ప్రమాదాల నివారణకు స్వచ్ఛందంగా రోడ్డు మరమ్మతులు చేపట్టిన యువకులను గ్రామస్తులు అభినందించారు. ఇక్కడ యువకులు చెన్నూరి శ్రీకాంత్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి(కిట్టు), రమణారెడ్డి, తిరుపతిరెడ్డి, మధుకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకటరెడ్డి, మనోజ్‌రెడ్డి ఉన్నారు.